అప్రమత్తతే శ్రీరామరక్ష !

• గత ఏడాది వర్షాకాలంలో చిలమత్తూరు మండలం మరువకొత్తపల్లి లైన్‌మెన్ నిర్మాణగౌడ్ విద్యుత్ మరమ్మతులు చేసేందుకు పోల్ ఎక్కి విద్యుత్ సరఫరా కావడంతో పోల్‌పై నుంచి పడి మృత్యు వాత పడ్డాడు.

• హిందూపురం మండలం సంతేబిదనూరు సమీపంలోని పొలాల్లో విద్యుత్ మరమ్మ తులు చేసేందుకు వెళ్లిన విద్యుత్ కాంటాక్ట్ కార్మికుడు విద్యుత్ షాక్‌తో మృతి చెం దాడు.

• హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లిలో నాలుగు నెలల క్రితం ఇంటి వద్ద సంపులో వేసిన మోటారుకు ఉన్న విద్యుత్ వైరు దెబ్బతినడం అది తడిసిన సమయంలో చూడకుండా మోటారు ఆన్ చేయడం.. అదే సమయం లో వైరు తాకిన 8 ఏళ్ల బాలుడు చని పోయాడు.



• వర్షాకాలంలో పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదాలు
• జాగ్రత్తలు పాటించాలంటున్న అధికారులు
• నిర్లక్ష్యంగా ఉంటే అంతే సంగతులు
• సమస్యలుంటే దృష్టికి తేవాలని వినతి
• ఫిర్యాదుకు అందుబాటులో 1912 నంబర్

హిందూపురం అర్బన్: వానకాలం ప్రారంభమైందం టే వర్షాలు, ఈదురు గాలులకు ఎక్కువగా విద్యుత్ తీగలు పడిపోతుంటాయి. విద్యుత్ సరఫరా అవుతున్న విషయం తెలియక తీగలను, స్తంభాలను పట్టుకొని మూగ జీవాలతో పాటు ప్రజలూ ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు అనేకం. పలు సందర్భాల్లో కిందికి వేలాడుతున్న తీగలు కూడా ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఈ నేపథ్యం లో విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బం దిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, పునరుద్ధ రణ చర్యలు చేపడుతున్నా అక్కడక్కడా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

చిన్న పొరపాటు జరిగినా...

వర్షాకాలం కావడంతో పొలాలు, ఇళ్ల వద్ద విద్యుత్ ప్రమాదాలు తరచూ జరుగుతుంటాయి. వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు పంటలకు నీరు పెట్టేం దుకు వెళ్లి పొరపాటున విద్యుదాఘాతానికి గురయ్యే ఆస్కారం ఉంది. కొంతమంది బోర్లు, మోటార్ల మర మ్మతుల సమయంలో ప్రమాదాల బారిన పడుతు న్నారు. పొలాల్లో తెగిపడిన విద్యుత్ తీగలు, కిందకు వేలాడే వైర్లతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇళ్ల వద్ద, పొలాల్లో విద్యుత్ వినియోగంలో తగిన జాగ్ర త్తలు పాటించాల్సిన అవసరం అవసరం ఎంతైనా ఉందని విద్యుత్‌శాఖ అధికారులు చెబుతున్నారు. రైతులు పొలాల్లోని బోరుబావులు, బావుల వద్ద విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసి పంటలు సాగు చేస్తున్నారు. విద్యుత్ వినియోగంలో ఏ చిన్న పొర పాటు జరిగినా ప్రాణాలు పోయే ప్రమాదముంది. ఈ రెండు నెలలు గాలులు ఎక్కువగా వీచే అవకా శాలు ఉండటంతో రైతులు పశువుల మేతకోసం తోలుకు వెళ్లే వారు మరింత అప్రమత్తంగా ఉం డాలని అధికారులు సూచిస్తున్నారు.

సొంతంగా పనులు చేస్తుండటంతో...

వర్షాకాలంలో ఈదురు గాలులతో విద్యుత్ తీగలు తెగిపడటం, స్తంభాలు విరిగిపోయి కరెంట్ సరఫరా అవుతుండటంతో విద్యుదాఘాతంతో ప్రజలు, పశువులు మృతి చెందుతున్నారు. రైతులు వ్యవ సాయ బోర్ల వద్దకు వెళ్లినప్పుడు అక్కడ సరైన వైరిం గ్ లేక, సొంతంగా ఫీజులు వేయడం, ఫ్యూజులు మార్చే సమయంలో కరెంట్ సరఫరా కావడంతో చనిపోతున్నారు. సర్వీస్ వైర్లు, వీధి దీపాలు సరి చేసేందుకు విద్యుత్ పోళ్లు ఎక్కడం కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన సంఘటనలను కూడా చూస్తు న్నాం. ఇళ్లలో కరెంట్ షాక్‌తో మృత్యువాత పడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇలా...

✔ వర్షం వచ్చిన సమయంలో విద్యుత్ స్తంభాలను తాకకూడదు.
✔ నీటిలో పడిన విద్యుత్ వైర్ల జోలికి వెళ్లకూడదు.
✔ భవన నిర్మాణ పనులు చేసేటప్పుడు విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలి.
✔ తడి చేతులతో, తడి బట్టలతో విద్యుత్ పరికరాలు ముట్టకోకూడదు. మరమ్మతులు చేయకూడదు.
✔ పిల్లలకు అందేంత ఎత్తులో స్విచ్ బోర్డులు ఏర్పాటు చేయకూడదు.
✔ స్తంభం, ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర మూత్ర విసర్జన చేయకూడదు.

కొన్నింటికే పరిహారం..



విద్యుత్ సంస్థలు కొన్ని రకాల ప్రమాదాలకు మాత్రమే నష్టపరి హారం అందిస్తాయి. మనుషులు, పశువులు మరణిస్తే సాయం అం దుతుంది. గాయాలైతే పరిహారం ఇవ్వరు. మనుషులకై తే రూ.5 లక్షలు, పశువులకైతే రూ.40 వేలు, మేకలు, గొర్రెలకు రూ.7 వేల చొప్పున నష్టపరిహారం చెల్లిస్తారు. ప్రమాదం జరిగిన సమయంలో తీసిన ఫొటో, పోలీస్‌లకు ఫిర్యాదు చేసిన కాపీ, శవ పంచనామా పత్రాలను విద్యుత్ అధికారు లకు ఇవ్వాలి. పశువులకై తే పశు వైద్యుడి పోస్టుమార్టం రిపోర్టు అధికారులకు ఇవ్వాలి. అన్నింటినీ పరిశీలించిన తర్వాత విద్యుత్‌శాఖ అధికారులు పరిహారం మంజూరు చేస్తారు.

విద్యుత్‌తో తమాషాలొద్దు



వర్షాకాలమైనా, ఎండాకాల మైన విద్యుత్ విషయంలో నిర్లక్ష్యంగా ఉండకూడదు. ఇం ట్లో తేమశాతం ఎక్కుగా ఉన్నా తడిచేతులతోకాని స్విచ్‌లు వేయకూడదు. పొలాలకు వెళ్లే రైతులు అప్రమత్తం గా ఉండి ఎక్కడా అతుకులు లేని వైర్లు, ఫ్యూజుల వద్ద నాసకుండా జాగ్రత్త పడాలి. ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడినా.. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పోళ్లకు విద్యుత్ సరఫరా అవుతున్నా వెంటనే విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి. టోల్‌ఫ్రీ నంబర్ 1912 సద్వినియోగం చేసుకోవాలి.

– భూపతి, ట్రాన్స్‌కో ఈఈ, హిందూపురం



విద్యుత్ స్తంభం నుంచి మోటరుకు

రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇలా...

• విద్యుత్ స్తంభం నుంచి వ్యవసాయ మోటరుకు మధ్య ఎక్కువ దూరం ఉండకుం డా చూసుకోవాలి. ఎక్కువ దూరం ఉంటే గాలులు వీచినప్పుడు వాటి మధ్య ఉండే సరీ ్వస్ వైరు వదులై మోటరుపై ప్రభావం చూపు తుంది.
• విద్యుత్ స్తంభం నుంచి మోటరుకు కరెంటు నేరుగా సరఫరా కాకుండా మధ్యలో ఫ్యూజ్ బ్యాక్, స్టార్టర్ తప్పని సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.
• అవసరమైనప్పుడు మోటరును పరిశీలిం చేందుకు, మరమ్మతులు చేసేందుకు అనువుగా ఉండే ప్రాంతంలో బిగించాలి.
• విద్యుత్ సరఫరాలో లో ఓల్టేజీని దృష్టిలో ఉంచుకొని సరైన ఫ్యూజును వేయాలి. మోటరు వద్ద ఫ్యూజ్‌లు, ఇండికేటర్ బల్బులు, స్టార్టర్‌ను ఒక చెక్కపై బిగించుకోవాలి. ఎట్టి పరిస్థితు ల్లోనూ ఇనుపడబ్బాపై బిగించకూడదు.
• విద్యుత్ సరఫరాలో లోపం ఉంటే మెకాని క్‌తో మరమ్మతు చేయించుకోవాలి. సొంతంగా మోటరును ముట్టుకోవద్దు.
• వర్షాలకు తెగిపడిన కరెంటు తీగలకు, విరి గిన విద్యుత్ స్తంభాలకు విద్యుత్ సరఫరా అయితే వెంటనే అధికారులకు తెలియజేసి సర ఫరా నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలి.

క్లుప్తంగా

గుట్టను ఢీకొన్న లారీ



పావగడ రహదారిలో గుట్టను ఢీ కొన్న లారీ

పెనుకొండ రూరల్: లారీ అదుపు తప్పి గుట్టను ఢీకొన్న సంఘటన పెనుకొండ సమీపంలోని రొద్దం – పావగడ రహదారిపై చోటు చేసుకుం ది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... పావగడ వైపు నుంచి పెనుకొండ వైపు వెళ్తున్న లారీ బుధవారం తెల్లవారుజామున షీ ఫారం రైల్వే వంతెన వద్ద గుట్ట నుంచి దిగే క్రమంలో అదుపుతప్పి గుట్టను ఢీకొంది. ఈ ఘటనలో లారీ ముందు భాగం పాక్షికంగా దెబ్బతినింది. డ్రైవర్ సురక్షితంగా బయటపడినట్లు స్థానికులు తెలిపారు.

రాజ్య రైతు సంఘం అధ్యక్షుడిగా పూజారప్ప



పూజారప్పను సన్మానిస్తున్న దృశ్యం

పావగడ: కర్ణాటక రాజ్య రైతు సంఘం హసిరు సేనె తాలూకా అధ్యక్షుడిగా తాలూకాలోని బ్యాడనూరు బి దొడ్డహట్టికి చెందిన రైతు ఉద్య మకారుడు పూజారప్ప ఎన్నికయ్యారు. దావణ గెరెలో బుధవారం జరిగిన రైతు సమ్మేళనం సభలో ఆ సంఘం అధ్యక్షుడు బసవరాజప్ప నేతృత్వంలో పూజారప్పను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పావగడకు చేరుకున్న పూజారప్ప విలేకరులతో మాట్లాడుతూ పావగడ రైతుల సర్వతోముఖాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. తనను కర్ణాటక రాజ్య రైతు సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్న రాజ్యా ధ్యక్షుడు బసవరాజప్పకు కృతజ్ఞతలు తెలి పారు. తాలూకా వ్యాప్తంగా పర్యటించి రైతు సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృ షి చేస్తానన్నారు. పూజారప్పకు ఎంపికపై స్థానిక రైతు సంఘం నాయకులు, వివిధ సం ఘాల నాయకులు హర్షం ప్రకటించారు.

పశు వైద్యశిబిరం



సూగురులో పశువులకు వైద్యం అందిస్తున్న దృశ్యం

హిందూపురం: పట్టణంలోని సూగురు, సడ్ల పల్లిలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 147 పశువులకు వైద్యచికిత్సలు చేసి గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తు టీకాలు వేశారు. అలాగే 47 పశువులకు గర్భకోశవ్యాధి చికిత్స, చిటుక వ్యాధి, ఏలిక పాముల నివారణ మందు అందించారు. అలాగే 27 ఆడదూడలకు నట్టల నివారణ మందుతో పాటు 250 పశువులకు గోరములకు నివారణకు మందు వేయించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు గిరిధర్, కార్యదర్శి కళ్యాణ్‌కుమార్, అసిస్టెంట్ గవర్నర్ తిమ్మారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కంది విత్తనాల పంపిణీ



విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏఓ శేఖర్‌నాయక్

అగళి: మండల పరిధిలోని హెచ్‌డీ హళ్లి గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని మం డల వ్యవసాయ అధికారు శేఖర్‌నాయక్ బుధ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన కంది విత్తనాలను రైతు భరోసా కేంద్రాలలో అందిస్తున్నామని తెలిపారు. వర్షాలు కూడా సకాలంగా కురుస్తున్నాయ న్నారు. నాణ్యమైన విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని ప్రతి రైతు కంది విత్తనాలను పొందాలని సూచిం చారు.

నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలి

మడకశిర: దేశ వ్యాప్తంగా నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇంతకు మునుపు నిర్వహిం చిన నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వ హించాలన్నారు. నీట్ పరీక్ష నిర్వహణలో జరి గిన అవకతవకలపై కూడా కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం ఆలస్యం చేయకుండా నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించి మెడికల్ విద్యా ర్థులకు న్యాయం చేయాలని కోరారు. నీట్ ఫలి తాలపై ప్రజలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయడానికి వీలుగా పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యం లో సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ నాయకులు ఉపేంద్ర, విష్ణు, నందకుమార్, ఓబుళరాజు తదితరులు కూడా పాల్గొన్నారు.

విద్యార్థులందరికీ విద్యా సామగ్రి

రొళ్ల: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యా ర్థులకు 2024–25 విద్య సంవత్సరానికి సంబంధిం చిన విద్య సామగ్రిని పూర్తిస్థాయిలో అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు పెనుకొండ డిప్యూటీ డీఈఓ రంగస్వామి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిల్వ ఉంచిన విద్యా సామగ్రిని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకూ ఎన్ని పాఠ్య పుస్తకాలు వచ్చాయి, ఇంకా ఎన్ని రావాల్సి ఉన్నాయో ఆరా తీశారు. డిప్యూటీ డీఈఓ రంగస్వామి మాట్లాడుతూ రొళ్ల మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 3,784 మంది విద్యార్థు లకు పూర్తిస్థాయిలో ఈ విద్యా సంవత్సరం విద్యా సామగ్రిని అందిస్తామన్నారు. 37,841 పాఠ్య పుస్త కాల కోసం నివేదికలు సమర్పించామన్నారు. అం దులో ఇప్పటి వరకు 13,124 పాఠ్యపుస్తకాలు సర ఫరా అయ్యాయన్నారు. అదేవిధంగా నోటు పుస్త కాలు 21,072, బెల్టులు 2,906 వచ్చాయని తెలి పారు. మిగతావి వచ్చిన వెంటనే ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది భోజరాజు, క్రిష్ణ మూర్తి, తిమ్మరాజు, సీఆర్పీ గిరిష్ తదితరులు పాల్గొ న్నారు.



విద్యా సామగ్రికి సంబంధించిన రికార్డులు తనిఖీ చేస్తున్న డిప్యూటీ డీఈఓ రంగస్వామి

కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోండి

మడకశిరరూరల్: మండలంలోని నీలకంఠాపురం గ్రామంలో ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (సూపర్ స్పెషాలిటీ కంటి ఆస్పత్రి)ని మడకశిర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కంటి ఆస్పత్రి ఏఓ రఫీక్ తెలిపారు. ఎల్వీ ప్రసాద్ కంటి పరీక్ష కేంద్రంలో బుధవారం ఘనంగా ద్వితీయ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. వైద్య సిబ్బందితో కలిసి ఆయన కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన ప్రజలకు కంటి పరీక్షలు చేశారు. ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి వైద్య సిబ్బంది మాట్లాడుతూ రెండు సంవత్సరాల్లో ఆస్పత్రిలో 4,979 మందికి కంటి పరీక్షలు నిర్వహించామ న్నారు. పేద ప్రజలు సద్వినియోగం చేసుకుని కంటి లోపం లేకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాల న్నారు.



కేక్‌కట్ చేస్తున్న సిబ్బంది

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

పావగడ: సమాజంలో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి. 18 సంవత్సరాల్లోపు బాలలను దుకాణాలు, హోటళ్లు, వెల్డింగ్ షాపులు, పరిశ్రమల యజమానులు ఎట్టి పరిస్థి తుల్లోనూ పనుల్లో చేర్చుకోకూడదు ' అని స్థానిక జేఎంఎఫ్‌సీ సీనియర్ సివిల్ న్యాయమూర్తి మాదేశ్ తెలియజేశారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన బాల కారి ్మక నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పిల్లలను పనులకు కాకుండా బడు లకు పంపాలని తల్లి తండ్రులకు సూచించారు. బీఈఓ ఇంద్రాణమ్మ మాట్లాడుతూ పిల్లలు తల్లి తండ్రులకు చేదోడు వాదోడుగా ఇంటి పనులు చేయవచ్చని, అయితే సంపాదన కోసం పనులు మాత్రం చేయకూడదని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హెచ్ శేషానందన్, ప్రధాన సివిల్ న్యాయమూర్తి సు. దీర్, అధిక సివిల్ న్యాయమూర్తి ప్రియాంక తదిత రులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న న్యాయమూర్తి మాదేశ్

నేడు పాఠశాలల ప్రారంభం

అమరాపురం: మండలంలోని ప్రాథమిక, ప్రాథమి కోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు ఏపీ మోడల్ పాఠశాల, కేజీబీవీ, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ గురు కుల బాలికల పాఠశాలలు గురువారం నుంచి ప్రారంభించనున్నట్లు ఎంఈఓ –1 రాఘవయ్య తెలి పారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు తప్పక సమయ పాలన పాటించాలని సూచించారు. విధిగా ఉపాధ్యా యులు హాజరు కావాలన్నారు.

మడకశిర: మండలంలో గురువారం నుంచి పాఠశా లలు పునఃప్రారంభం కానున్నాయని స్థానిక ఎం ఈఓ భాస్కర్ తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని పాఠ శాలలు తొలిరోజు పునః ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మొదటి రోజే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. మండలంలోని 119 పాఠ శాలలకు పాఠ్య పుస్తకాలను సరఫరా చేశామన్నారు. అదే విధంగా స్టూడెంట్ కిట్లను కూడా అన్ని పాఠశా లలకు సరఫరా చేశామని తెలిపారు.



నేడు వారపు సంత వేలం

లేపాక్షి: మండల కేంద్రమైన లేపాక్షిలో వారపు సం తతో పాటు బస్టాండులో వ్యాపార వ్యవహారాలు నిర్వహించుకోవడానికి గురువారం ఉదయం 11 గంటలకు లేపాక్షి గ్రామ పంచాయతీ కార్యాలయం లో వేలం పాట నిర్వహిస్తున్నట్లు గ్రామ కార్యదర్శి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనే పాటదారులు వారపు సంతకు రూ.30 వేలు, బస్టాండుకు రూ. రూ. 2 లక్షలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు.

వేలం ద్వారా రూ.3.53 లక్షల ఆదాయం



వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

అమరాపురం: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం పంచాయతీ ఆదాయ వనరుల వేలం పాట ద్వారా రూ. 3.53 లక్షల ఆదాయం సమకూరినట్లు ఈఓఆర్డీ నాగము ని, ఈఓ భాస్కర్ తెలిపారు. వారపు సంత, బస్టాం డు, మటన్ మార్కెట్‌లకే ఈఓ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. బస్టాండు వేలం పాటను నాగరాజు రూ.1,78,000, వారపు సంతను జోగిం ద్ర, రూ.1,40,500, జంతువధశాల మంజునాథ్ రూ.35,100కు పాట పాడి దక్కించుకున్నట్లు చెప్పారు. దీంతో మొత్తం రూ.3,53,600 పంచాయ తీకి ఆదాయం వచ్చినట్లు ఈఓ భాస్కర్ తెలిపారు. అలాగే దినసరి మార్కెట్‌కు ఎవరూ పాట పాడక పోవడంతో వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు.

ముగిసిన వేసవి సెలవులు

• చివరిరోజూ మైదానాల్లో సందడి

మడకశిరరూరల్: వేసవి సెలవులు ముగి శాయి. గురువారం నుంచి అధికారికంగా అన్ని పాఠశాలలను తిరిగి ప్రారంభంకా నున్నాయి. అయితే వేసవి సెలవులకు చివరి రోజైన బుధవారం కూడా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థు లతో కిటకిటలాడింది. క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్ తదితర క్రీడల్లో వారంతా మునిగి తేలారు. పాఠశాలలు గురువారం నుంచి ప్రారంభమవుతుండటంతో ఆట లకు బై చెప్పి... మళ్లీ పుస్తకాలతో కుస్తీ పట్టనున్నారు.



ఫుట్‌బాల్ ఆడుతున్న పిల్లలు



క్రికెట్ ఆడుతున్న విద్యార్థులు



వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

విద్యా సామగ్రి సద్వినియోగం చేసుకోండి

పావగడ: పాఠశాల ప్రారంభ దశలోనే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అం దించిన విద్యా సామగ్రిని సద్వినియోగం చేసుకుని తద్వార మెరుగైన విద్యను అభ్యసించాలని జేడీఎస్ నేత గంగినేని దేవరాజ్ విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధ వారం ఏర్పాటు చేసిన విద్యా సామగ్రి వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

పాఠశాలలకు స్టూడెంట్ కిట్లు

హిందూపురం టౌన్: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు అందజేస్తున్న స్టూడెంట్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారులు గంగప్ప, ప్రసన్న లక్ష్మీ ప్రారం భించారు. బుధవారం పట్టణంలోని ఎంజీఎం పాఠశాలలోని స్టాక్ పాయిం ట్ నుంచి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేశారు. 1 నుంచి 7వ తరగతికి సంబంధించి పాఠ్య పుస్తకాలు స్పెల్–1 లో 25,103, 8 నుంచి 10వ తరగతి పాఠ్యపుస్తకాలు 52,596, నోటు పుస్తకాలు 97,056, బెల్టులు 9,325, ఇతర సామగ్రి అందిందన్నారు.

చిలమత్తూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలను పం పిణీ చేసినట్లు ఎంఈఓ–1 పద్మప్రియ పేర్కొన్నారు. పాఠశాలలు పునః ప్రారం భం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, బెల్ట్‌లు, నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నామన్నారు. మండలంలో మొదటి విడతలో 13,557 పాఠ్యపుస్తకాలు , 2,746 బెల్ట్‌లు, 25,500 నోట్‌బుక్స్ వచ్చాయన్నారు.

రికార్డుల పరిశీలన

పెనుకొండ: పట్టణంలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం న్యాక్ టీం (కమీషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్) లోని అకాడమీ అధికారులు జానకీరాం, వరప్రసాద్ రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు అన్ని విభాగాలను సందర్శించారు. త్వరలో కళాశాలను ముఖ్య టీం సందర్శించనుందని, అందుకే ముందుగానే లోటు పాట్లను సరిదిద్ది కళాశాలకు ఉత్తమ గ్రేడింగ్‌రే దోహదపడేలా సూచనలు, సలహాలు అందించారు.

పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

హిందూపురం టౌన్: పుణ్యక్షేత్రాలైన కాశీ, అయోధ్యలకు హిందూపురం ఏపీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 24న అయోధ్య, కాశీకి 8 రోజుల యాత్ర నిమిత్తం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేశామన్నారు. అయోధ్య, కాశీ యాత్రకు రానుపోను ఒక్కొక్కరికీ రూ.8,500 చార్జీలు నిర్ణయించామ న్నారు. పవిత్ర పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. టికెట్లు కావాల్సిన వారు సెల్ నంబర్ 9440834715ను సంప్రదించాలని కోరారు. అలాగే జూలైలో 12వ తేదీ , ఆగస్టులో 9వ తేదీ హిందూపురం డిపో నుంచి అయోధ్య, కాశీకి బస్సులు ఉంటాయన్నారు.